షార్‌లో ఘనంగా స్వాతంత్రదినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : భారత అంతరిక్ష రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరికోట లోని స్పేస్ సెంట్రల్ స్కూల్ మైదానం 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపించారు, ముందుగా షార్ డైరెక్టర్ రాజరాజన్ ఆర్ముగం చేతులు మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ఆయన పోలీస్ బృందం అందజేసిన గౌరవ వందనాన్ని అందుకున్నారు, ఈ సందర్భముగా వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన వారికి డైరెక్టర్ చేతులు మీదుగా జ్ఞాపికలను అందజేశారు,అనంతరం జరిగిన ప్రదర్శనలలో చిన్నారులు చేసిన యోగ మరియు పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి, అలాగే పోలీస్ బలగాలు దుండగుల దాడులను ఎలా ఎదురుకుని కాల్పులు చేస్తారో డ్రిల్ చేసి చూపించారు,దేశం లోని వీవీఐపీ లకు భద్రత కల్పించే విధానాన్ని కూడా ప్రదర్శించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు,దేశభక్తి గీతాలకు విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు, ఈ సంబరాల్లో షార్ డైరెక్టర్ రాజరాజన్ మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో శ్రీహరికోట నుండి ఎనిమిది కీలకమైన రాకెట్ ప్రయోగాలు చేయడం జరిగిందని,అందులో ఒకటి చంద్రయాన్ -3 ఉందని ఇది ఇంకా చంద్రుని చుట్టూ ప్రయాణం సాగిస్తుందని అన్నారు, వచ్చే నెల మొదటి వారం మరో కీలకమైన ప్రయోగం కు షార్ సిద్ధమవుతుంది సూర్యుని పై పరిశోధనల కోసం ఆదిత్య మిషన్ ను ప్రయోగిస్తున్నట్లు షార్ డైరెక్టర్ తెలియజేసారు, ఈ వేడుకల్లో షార్ సెంటర్ కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి, కమాండెంట్ రేఖ నంబియార్, గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంటు మురళి, ఇలగనూరు వీఆర్వో చరిష్మా, కంప్యూటరు ఆపరేటరు సురేష్ కు మంగళవారం తిరుపతిలో పురస్కారాలు అందజేశారు. భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, కలెక్టరు వెంకట్రమణారెడ్డి వీరికి ఉత్తమ సేవా పురస్కరాలు ప్రదానం చేశారు. పురస్కారాలు అందుకున్న ఉద్యోగులను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

అబ్బురపరిచిన విద్యార్థులు విన్యాసాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు జాతీయ పతాకం చేతబట్టి అబ్బురపరిచే, ఆశ్చర్యం కలిగించే పలు విన్యాసాలతో ఆకట్టుకు న్నారు. పిరమిడ్ లతో ప్రదర్శన చేపట్టారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఎందరో వీరులు త్యాగ ఫలితంగా నేడు స్వాతంత్ర్య దినోత్సవం వచ్చిందని వారందరి స్ఫూర్తితో మన దేశాభి వృద్ధికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాడ వాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చిల్లకూరు: 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వాడ వాడలా ఘనంగా జరిగాయి. మండలపరిషత్ కార్యాలయంలో యంపిపి తుపాకుల వెంకటరమణమ్మ, తాహాశీల్దార్ కార్యాలయంలో తాహాశీల్దారు శ్రీనివాసులు, పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బి. గోపాల్ జాతీయ జండా ను ఎగురవేసి వందన సమర్పణ చేసారు. చింతవరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో యంపిటిసి మాధవి, బూదనం గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనపర్తి దిలీప్‌కుమార్‌రెడ్డితదితరులుపాల్గొన్నారు. మండల పరిదిలోనిఅన్నిపాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో ,కర్మాగారాలలో,ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఘనంగా బుల్లెట్ జయశ్యామ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయాశ్యామ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని బుల్లెట్ జయశ్యాం కేకులు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా అభయ క్షేత్రంలో మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం సమీపంలో సాదువులకు కూడా అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆటో డ్రైవర్లకు వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ జయాశ్యామ్ అనుచరులు పాల్గొన్నారు.

టీఎంవీకండ్రిగలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగ సచివాలయంలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వద్ద తాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకం ఆవిష్కరిం చారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 77 ఏళ్లు అయినప్పటికీ బీసీలు ఇంకా రాజకీయంగా ఎదగక పోవడం బాధాకరమని బాలాజీ ప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు బీసీలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరుకున్నారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమశ్రీ, మునిరామిరెడ్డి, భాస్కర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పూర్తి చేసుకున్న బొల్లినేని నిత్యన్నదానం

అన్నదాన కేంద్రాన్ని సందర్శించిన బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, జేకే స్టీల్ అధినేత, తెలుగుదేశం పార్టీ నేత బొల్లినేని జగన్నాథం నాయుడు చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమానికి మంగళవారం నాటికి ఏడాది పూర్తి చేసుకుంది. గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభించిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని బొల్లినేని జగన్నాథంనాయుడు విరామం లేకుండా ఏడాది కొనసాగించారు. నిత్యం సుమారు 500 మందికి అన్నదానం చేస్తూ వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆశీస్సులతో ఇకపై కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. బొల్లినేని ప్రారంభించిన నిత్యాన్న కార్యక్రమానికి ఏడాది పూర్తయిన సందర్భంగా దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ పరిశీలించారు. ఆమె స్వయంగా పేదలకు అన్నదానం చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అన్నా క్యాంటీన్ ప్రారంభించే వరకు నిత్యన్నదాన కేంద్రం జరిగేలా జగన్నాథం నాయుడికి శక్తిని ప్రసాదించాలని దీవించారు. బొల్లినేని జగన్నాధం నాయుడు మాట్లాడు తూ... పేదవాడు ఒకపూట అన్నంకు తపిస్తుంటాడని అటువంటి వాడికి కడుపునిండా అన్నం పెడితే ఎంతో తృప్తి చెందుతాడ న్నారు. పేదలకు మరింత సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సేవకు శ్రీకారం చుట్టానని ఆయన చెప్పారు. పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారంకు పోరాడేందుకు తెలుగుదేశం పార్టీలో చేరానని తెలిపారు. ఆ శివయ్య ఆశీస్సులతో నిత్యన్నదాన కార్యక్రమంలో మరింత మంది పేదలకు అన్నదానం చేసే శక్తిని ప్రసాదించాలని బొల్లినేని జగన్నాధంనాయుడుకోరుకున్నారు.

ప్రశాంత్ కు ఉత్తమ మెసెంజర్ పురస్కారం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండల వనరుల కేంద్రంలో పని చేసే ప్రశాంత్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ప్రశాంత్ చేస్తున్న సేవలను గుర్తించి అధికారులు ఇతనిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ ఏడాది తిరుపతి జిల్లాలో ఉత్తమ మెసెంజరు పురస్కారానికి ఎంపికైన ఏకైక ఉద్యోగి ప్రశాంత్ కావడం గమనార్హం. తిరుపతిలో జరిగిన 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, కలెక్టరు వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా ప్రశాంత్ ఈ సేవా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ప్రశాంత్ ను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

78వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు

ఉద్యోగుల అత్యుత్తమ సేవలతో సంస్థకు జాతీయ అవార్డులు - వినియోగదారుల సేవలకోసం రోబో కాల్ టెక్నాలజీ

------- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎండి కె. సంతోష రావు -------

విశాలాంధ్ర- తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్ పిడిసిఎల్)లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ అనంతరం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోగలుగుతున్నామని అన్నారు. భారత స్వాతం త్ర్యం కోసం అసువులు బాసిన మహనీయుల అడుగుజాడల్లో నడు చుకుంటూ వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు. వినియోగదారులకు సంస్థ ఉద్యోగులు సమిష్టి కృషితో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా సంస్థ ఇటీవల జాతీయ స్థాయి అవార్డులను అందుకోవడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సంస్థ పరిధిలో రికార్డు స్థాయిలో 78,515 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేశామన్నారు. సంస్థ పరిధిలోని 11.90 లక్షల మంది రైతులకు పగటి పూట 9 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు. ఇక సంస్థ పరిధిలో ఆన్లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు 55.76 శాతానికి చేరుకుందన్నారు. విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, సత్వర సేవలనందించేందుకు వీలుగా ఎపిఎస్పిడిసిఎల్ కాల్ సెంటర్లో రోబో టెక్నాలజీని వినియోగిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు టోల్-ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.ఎన్. బాబు, ఎన్.వి.ఎస్. సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వై. లక్ష్మీనరసయ్య, కెఆర్ ఎస్ ధర్మజ్ఞాని, డి.వి. చలపతి, కె. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణమ రాజు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్, ఆది శేషయ్య, సురేంద్ర నాయుడు,రామచంద్ర, భాస్కర్ రెడ్డి, మురళి, రమణాదేవి, శారద, సురేంద్ర రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంప్రోక్షణ చేయకుండానే అధికారుల తీరుపై విమర్శలు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సంప్రోక్షణ పూజలు చేయకుండానే జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి మంగళవారం యథాతథంగా పూజలు చేయడం విమర్శలకు తావిస్తోంది. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో కాలభైరవ స్వామి సమీపంలో సోమవారం విద్యుత్ షాక్ తో నరేంద్ర (35) అనే ఒప్పంద పారిశుధ్య కార్మికుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ముక్కంటి ఆల యంలో శాంతి పూజలు, సంప్రోక్షణ చేయాల్సి ఉంది. అయితే ఈ పూజలు చేయకుండానే స్వామి అమ్మవా ర్లకు పూజలు చేయడం, భక్తులను దర్శనానికి అనుమతించడం పట్ల ముక్కంటి భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పూజలు గురించి అడిగిన వారికి పారిశుధ్య కార్మికుడు నరేంద్ర ఆలయంలో చనిపోలేదని... ఆస్పత్రికి తీసుకెళ్లే మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచాడని వాదిస్తున్నారు. ప్రాణాలు ఎక్కడ కోల్పోయాడనే సంగతి పక్కన పెట్టి... ప్రమాదం నేపథ్యంలో శాంతి పూజలు చేసి ఉంటే బాగుండేదని ముక్కంటి భక్తులు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: దేశవ్యాప్తంగా జరిగే పంద్రాగస్టు వేడుకలలో మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో ని విద్యా వనరుల కేంద్రంలో ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, ఆవుల మునిసుబ్రహ్మణ్యంల సమక్షంలో సిఆర్పిలు సిబ్బందితో త్రివర్ణ పథకాన్ని ఎగరేశారు, ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి ఆరణి ప్రతిమ,ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి ,ఎంపీడీవో డి నరసింహారావు, జాతీయ పతాకాన్ని ఎగరేశారు, తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది జండా ఎగరేశారు, వ్యవసాయ శాఖ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డాక్టర్ దివాకర్,పోలీస్ స్టేషన్ లో, సింగల్ విండో కార్యాలయం, తెలుగు గంగా కార్యాలయం, ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలో మూడు రంగుల జెండాను ఆర్భాటంగా ఎగరవేశారు, సొసైటీ భవనంలో సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డుమెంబర్అజయ్‌కుమార్‌రెడ్డి,మాజీసర్పంచ్‌సిహెచ్ విజయ భాస్కర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

సమరయోధుల పోరాట బలం... అమర వీరుల త్యాగ ఫలం

విశాలాంధ్ర - నారాయణవనం : మన స్వతంత్ర దినోత్సవం.. సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకొని భరతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైనరోజు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద 77 స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనేటీ ఆదిములం 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని నారాయణవనం ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఎమ్మెల్యే జాతీయ జెండానుఎగారావేశారు జడ్పీటీసీ కోనేటీ సుమంకుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 77 స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వానర్ ఇ, సొరకాయలు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జడ్పీటీసీ కోనేటీ సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి డీసీసీ డెరెక్టర్ ఊరప్ప ఏకంబరం ఎంపీడీఓ గుణశేఖర్ చాచివాలయ చిబ్బందులు వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నా భూమి నా దేశం - నేల తల్లికి వందనం



విశాలాంధ్ర - నారాయణవనం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ,కార్యాలయం ఆవరణములో ఉన్న కామ్యూనిటీ భావనములో మొక్కలు నాటారు.అనంతరం కమ్యూనిటీ భావనములో నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వయించారు ఈ కార్యక్రమానికి ముక్కియా అతిథులుగా సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు,ఈ కార్యక్రమాన్ని,జడ్పీటీసీ కోనేటీ సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వానర్ ఇ, సొరకాయలు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి జడ్పీటీసీ కోనేటీ సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి డీసీసీ డెరెక్టర్ ఊరప్ప ఆర్ డి ఏగంబరం ఎంపీడీఓ గుణశేఖర్ ఉపాధి ఆమి అధికారి వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రివర్ణ అలంకారంలో ఆంజనేయ స్వామి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణ పరిధిలోని సిరామిక్ ఫ్యాక్టరీ రోడ్డులో వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం త్రివర్ణ పతాక అలంకారంలో అలంకరించారు. ప్రత్యేక రోజులలో శ్రీ ఆంజేయస్వామికి ఆలయ నిర్వాహకులు వివిధ అలంకారాలలో స్వామి వారిని అలంకరిస్తున్నారు.భక్తుల విశేష ఆదరణను దృష్టిలో ఉంచుకుని స్వాతంత్ర్య దినోత్సవం మంగళ వారాన్ని పురస్కరించుకుని సీత, రాములను, లక్ష్మణులను త్రివర్ణ వస్త్ర అలంకారంలో అలంకరించారు. సిరామిక్ యూత్ ట్రస్టు భక్తులకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు.

యోధులను స్మరించడం పౌరుల బాధ్యత: 7వ అదనపు జిల్లా జడ్జ్

విశాలాంధ్ర - గూడూరు : దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన యోధులను స్మరించుకోవడం పౌరులందరి బాధ్యతని, వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జ్ షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం అన్నారు. గూడూరు పట్టణంలోని కోర్టు ఆవరణలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడవ అదనపు జిల్లా జడ్జి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ దేశం స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారని వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని అన్నారు. అందరూ ఐకమత్యంగా ఉండి దేశాభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లాయర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : దేశ ప్రజలందరూ స్వతంత్రంగా జీవించడానికి ఎందరో మహానీయులు ప్రాణత్యాగం చేశారని ప్రతి ఒక్కరు సమానంగా ఉండడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి బానిసత్వాన్ని తొలగించి స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు అనేక పోరాటాలు చేసి ప్రాణాలను సైతం వదిలారని గుర్తు చేశారు. వారందరిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులతో ప్రతి ఒక్కరు స్వతంత్రంగా జీవిస్తున్నారని తెలి పారు. ఆర్డీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ వ్యాపార నిమిత్తం మన దేశానికి వచ్చిన బ్రిటిష్ వారు ప్రజలం దరిని బానిసలుగా చూసేవారని, వారి నుండి దేశాన్ని కాపాడేందుకు ఎందరో మహనీయులు పోరాటాలు చేసి స్వాతంత్ర్యం సాధించారని అన్నారు. వారి ఆశయ సాధనకు, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ మేరిగ మురళి, కమిషనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ బాల లీలారాణి, ఎంపీపీ గురవయ్య, వైసిపి నాయకులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి, బత్తిని విజయ్ కుమార్, పలు శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న అగ్రిగోల్డ్ బాధితుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర -తిరుపతి: అన్నమయ్య చిత్తూరు, ఉమ్మడి జిల్లాల అగ్రిగోల్డ్ భాధితుల అన్ని రాజకీయ పార్టీల , ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నేత బెల్లం కొండ శ్రీనివాస్ తెలిపారు.అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అగ్రిగోల్డ్ భాధితులు, అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం 27వ తేదీ ఆదివారం ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది.ఈ సమావేశాన్ని ప్రతి అగ్రిగోల్డ్ భాధితుడు భాద్యత తీసుకొని విజయవంతము చేయాలనీ పిలుపు ఇచ్చారు. ,నలభై వేల కోట్ల అస్తులు వున్నా ఇరవై వేల మంది ఫ్లాట్స్ కు డబ్బు కట్టి రిజిస్ట్రేషన్ చేయ కుండా కాలయాపన జరుగుతుంది, ఒక్క చంద్ర గిరి మండలం, ఎమ్ కొత్త పల్లి లోనే 437, ఫ్లాట్స్ డబ్బులు కట్టి అసంపూర్తిగా వున్నాయి,వెంటనే రిజిస్ట్రేషన్ చేయా లి. అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు, మాట తప్పను, మడమ తిప్పను, మీ సమస్యను నెలల వ్యవధిలో పరి స్కారం చేస్తాను, అని ప్రతి పక్ష నాయకుడిగా మాట ఇచ్చారు., ప్రస్తుత ముఖ్యమంత్రి గారి హోదాలో మాట్లాడడానికి అవకా శము ఇవ్వలేదు, మాకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చలని డిమాండ్ చేసారు. ఈ సమావేశము బెల్లం కొండ శ్రీనివాస్ అధ్యక్ష తన జరిగినది,పి శివరామ కృష్ణ, కే జయంతి, జయచంద్ర, ఈశ్వరయ్య, కృష్ణదేవరాజు, సిద్ధారెడ్డి, మునికృష్ణయ్య, ఫణి కుమార్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో కిరణ్‌కు ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం నారాయణపురం వీఆర్వో కిరణ్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. తిరుపతిలో జరిగిన భారత 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, కలెక్టరు వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా కిరణ్ ఈ పురస్కారం అందుకున్నారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు కిరణ్ కు ఈ అవార్డు దక్కింది. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న వీఆర్వో కిరణ్ ను పలువురు అభినందించడంతో పాటు... శుభాకాంక్షలు తెలియచేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పోలీస్ స్టేషన్,ఎంపీడీవో రెవెన్యూ,కార్యాలయల నందు మంగళవారం77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఎస్సై సిహెచ్ కృష్ణారెడ్డి, దొరవారిసత్రం ఎస్సై తిరుమల రావు జాతీయ జెండాను ఎగరేసి వందన సమర్పణ చేసారు.ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి జెండా వందనం సమర్పణ చేశారు,తదుపరి ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ పొలం రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో స్వతంత్ర సమరయోధులు ప్రాణా లు లెక్కచేయకుండా ప్రాణ త్యాగం ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని తెలిపారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు అందుకున్న ఎంపీడీఓ,తహాశీల్ధార్

విశాలాంధ్ర - నారాయణవనం : మండలంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు తాము అందించిన ఉత్తమ సేవలకు , సత్యవేడు శాసన సభ్యులు కోనేటీ ఆదిములం ద్వారా మంగ ళవారం ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. మండలంలో ఎంపీడీఓ గుణశేఖర్ తహసీల ధర్ ప్రమీల విధులు నిర్వహిస్తున్న తన కర్తవ్యని కుర్తించి వారికీ ఉత్తమ సేవా పురస్కారాలు మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కారాలను ఎమ్మెల్యే కోనేటీ ఆదిములం ద్వారా ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్నారు.ఈ సేవా పథకాలు తమకి మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి డీసీసీ డైరెక్టర్ ఊరప్ప వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాకాల : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం పాకాల మండ లంలో ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాల యాలలో, ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ లోకనాథం, తహాసిల్దార్ కార్యాలయంలో తహాసిల్దార్ భాగ్యలక్ష్మి , పోలీస్ స్టేషన్లో సీఐఓబులేసు, పాకాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కస్తూరిలు జెండా ఎగురవేశారు.

సిఐ వెంకటేశ్వర్ల రెడ్డికి ఉత్తమ సేవా పథకం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలో తనదైన శైలిలో విధులు నిర్వ హించి ప్రజల మన్ననలు పొందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ .వెంకటేశ్వర రెడ్డి గారి విశిష్ట సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవా పతకం తో సత్కరించింది. స్వాతంత్ర దినోత్సవం రోజున తిరుపతిలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కె.నారాయణస్వామి గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అదే విధముగా తడ పోలీస్ స్టేషన్ నందు విదులు నిర్వర్తిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డికి కూడా స్వాతంత్ర దినోత్సవం రోజున తిరుపతి లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా సమక్షంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కె.నారాయణస్వామి గారి చేతులమీదుగా ప్రశంసాపత్రము అందుకోవడం జరిగింది.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు తమ ధన మాన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి స్వాతంత్రం సాధిం చారన్నారు.ఈకార్యక్రమంలోభైరవరంపిఏసిఎస్ అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అవార్డు అందుకున్న బల్లికిరణ్‌కుమార్

విశాలాంధ్ర-నాయుడుపేట : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, జాయింట్ కలెక్టర్ డి.కె బాలాజీ ల చేతుల మీదుగా ఉత్తమ 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అవార్డును నాయుడుపేట 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బల్లి కిరణ్ కుమార్ అందుకున్నారు. 108 అంబులెన్స్ మెడికల్ ఎమర్జెన్సీ టెక్నీషియన్‌గా సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఉత్తమ 108 అంబులెన్స్ ఎమ ర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా ఎంపిక చేసింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ లు ఉత్తమ ప్రశంసా పత్రాలను బల్లి కిరణ్ కుమార్‌కి అందజేశారు.

హీరా మదరసాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, తొండవాడ పంచాయతీలో షేక్ నౌహీరా స్థాపించిన హీరా మదరసాలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మదరసా ప్రిన్సిపాల్ ముబారక్ జాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మదరసా మేనేజర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడానికి అసువులు బాసిన ఎందరో మహానుభావులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినులు జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థినులకు సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. స్వలాభాపేక్ష లేకుండా మదరసాను నిర్వహిస్తున్న వ్యవస్థాపకురాలు షేక్ నౌహీరా ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

వైకాపా సత్యవేడు నియోజకవర్గం ప్రచార కార్యదర్శి ఓడూరు ఉజ్వాల రెడ్డి

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాళ్యెం మండలం బత్తులవల్లంవల్లం పంచాయతీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం నాడు 77 వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు, గ్రామ యువతతో కలిసి ఉజ్వలరెడ్డి త్రివర్ణ పతాక ఆవిష్కరణ లో పాల్గోన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వాంతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ సర్వతో ముఖాభివృద్ధికి యువత నడుం బిగించాలి, ప్రస్తుతం యువత దేశం నాకేమి చేసింది అన్న ప్రశ్నకు బదులుగా దేశం కోసం మనం ఏమి చేశాం అనేటటువంటి స్ఫూర్తి నినాదాన్ని ప్రతి ఒక్కరూ కర్తవ్యం దీక్షగా ఆచరించి, భారతదేశ సర్వతో ముఖాభివృద్ధికి శ్రమించాల్సిన భాధ్యత యువతరంపై ఉందన్నారు.ప్రపంచ పరిధిలో తక్కిన దేశాలకు దీటుగా భారతదేశంను అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందాలంటే నేటి యువత పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు.నాడు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులతో పాటు నేడు మనకోసం సరిహద్దులో శత్రు దేశాల కుట్రలకు అమరులైన సైనిక సోదరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత,అలాగే కొన్ని విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు సైతం ఎదురడి విశిష్ట సేవలు అందించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్న వైద్యం, పోలీసు, పారిశుధ్య కార్మికులు, మరియు సచివాల యం సిబ్బందికి మనం ఎప్పుడు రుణపడి ఉండాలని వారి సేవలను గుర్తుచేశారు .అనంతరం క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచి విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్,విద్యా సామగ్రి బహుమతులు అందజేశారు. విద్యార్థులకు, యువతకు స్వీట్లు పంపిణీ చేసే శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్ర మంలో సర్పంచ్ కందేల లోకేశ్వరి, సెక్రటరీ పద్మనాభరాజు, పాఠశాల, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరుడు, భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు ,సచివాలయం సిబ్బందిపాల్గొన్నారు,

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

శ్రీవారి కాలినడక భక్తులకు రక్షణ కల్పించండి

బీసీవై పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు:-శ్రీవారి కాలినడక భక్తులకు రక్షణ కల్పించాలని బి సి వై పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్ తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి నడక దారిలో భక్తులపై ఎన్నడూ లేని విధంగా అడవి జంతువులు దాడి చేయడం జరుగుతున్నది అన్నారు ఈ మధ్యకాలంలో ఒక అబ్బాయి చిరుత చేతికి చిక్కి అదృష్టవసత్తు ప్రాణాలు దక్కించుకోవడం జరిగిందన్నారు అదే రీతిలో ఒక పాప పులి చేతిలో చిక్కి మరణించడం జరిగిందని పత్రికల్లో రావడం జరిగిందన్నారు వెలుగు బంటులు నడకదారిలోకి తరచూ వస్తున్నాయని తెలవడం జరిగిందన్నారు శేషాచలం అడవులలో ఎర్రచందనం స్మగ్లర్లు బ్లాస్టింగులు చేయడం వలన భారీ శబ్దం రావడంతో అడవుల నుండి జంతువులు జనజీవనంలోకి రావడం జరుగుతున్నది అన్నారు శ్రీవారి కాలినడక భక్తులకు అనేక నిబంధనలు పెడుతున్నారు గాని ఎర్రచందనం స్మగ్లర్ల పై చర్యలు చేపట్టలేదు అన్నారు ఎర్రచందనం స్మగ్లర్ల పై చర్యలు చేపట్టాలని కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు కమిటీ వేయడం జరిగిందని అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దల అండదండలతో శ్రీవారి సంపదను కొంతమంది దోచుకోవడం జరుగుతున్నది అన్నారు ఇప్పటికైనా టీటీడీ యాజమాన్యం శ్రీవారి నడక భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎర్రచందనం స్మగ్లర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ ఆధ్వర్యంలో77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. అనంతరం స్వతంత్రం కోసం పోరాడిన సమరయోధులు పోరాట పటిమను గుర్తుకు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ లు చాన్నా కమల్, కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు కోదండరామయ్య, బి ఆర్ సి కుమార్, రమేష్ రెడ్డి,నాగరాజా, శ్యామ్ సుందర్ రాజ్,రవి, హైదర్,శ్యామ్, రహీమ్ ఖాన్, ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్, మున్నా, వీరభద్ర,శశి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా 77వ స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: 77వ సాతంత్ర వేడుకలను పురస్కరించుకుని మంగళవారం వాడ వాడలా జాతీయ పతకాన్ని ఎగురవేసిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయ, మండల విద్యాశాఖ కార్యాలయంలో కార్వేటినగం పంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద ఎంపీపీ లతబాలాజీ , మండల కోఆపషన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి ఎంపీడీవో మోహన మురళీ, ఎంఈవొ విజకుమార్, ఈవొపీఆర్డీ లక్ష్మీపతి, ఈవా పీఎస్ మణి ఆధ్వర్యంలో మువన్నెల జెండాని ఆవిస్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరులను స్మరించుకోవాలని గుర్తు చేశారు అనంతరం మాజీ సైనికులను శాలువలు కప్పి, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే పదోతరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థినీలకు నగదు బహుమతులను అందించారు. అదే విధంగా జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్), ప్రభుత్వ డిగ్రీకళాశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో స్వాతంత్ర్యం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఏకాంబరం, వెంకటేష్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఏకాంబరం విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

మండలంలో మువ్వన్నెల రెపరెపలు..

విశాలాంధ్ర - వి. కోట... దేశ వ్యాప్తంగా మంగళవారం జరుపుకున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలో మువ్వన్నెల జెండాలు రెప రెపలాడాయి. స్థానిక ఎంపీపీ కె. యువరాజ్ సొంత పంచాయతీ చింతమాకులపల్లి లోని సచివాలయంలో తొలుత జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన వైస్ ఎంపీపీ దా, తమీం ఖాన్, ఎంపీడీఓ మహేష్, మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్ తో కలసి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జెండా ఎగురవేసశారు. అనంతరం వెలుగు కార్యాలయం తో పాటు మండలంలోని పలు ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని పద్దెనిమిది పంచాయతీలలో సర్పంచులు జెండా వదనం చేయగా మండల కేంద్రంలోని అన్ని అర్బన్ పోలీసు స్టేషన్ లో సి. ఐ. ఆశీర్వాదం, ఎస్సై మనోహర్, తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దారు చిట్టిబాబు తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకం ఎగుర వేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.

కడప శిల్పారామంలో కళాతరంగిణి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : కడప పట్టణంలోని శిల్పారామంలో రాష్ట్ర పర్యాటక శాఖ అధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో బైరెడ్డిపల్లె కళాతరంగిణి సంస్థ విద్యార్థులు పాల్గొని ఉత్తమ కళాప్రతిభతో ప్రశంసలందుకున్నారు . శాస్త్రీయ , జానపద , దేశభక్తి నృత్యాలు ప్రదర్శించిన విద్యార్థులను శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు పద్మాకర్ రావు , భద్ర , కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపకులు రాజేష్ బాబు , కో ఆర్డినేటర్ మస్తాన్ పాల్గొన్నారు.

బొల్లిగుట్టపై జాతీయ పతాకాన్ని ఎగర వేసిన యవకులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఎంపీడీవొ కార్యాలయానికి రెండు కిలో మీటర్ల దూరంలో సుమారు 300 అడుగులు ఎత్తు ఉన్న బొల్లిగుట్టపై మంగళవారం ఉదయం 77వ సాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ యువకులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి స్వాతంత్ర్య సమర యోదులను స్మరించుకున్నారు. -164 అడుగుల జాతీయ పతాకాన్ని ఊరేగింపు కార్వేటినగరంలోని శ్రీలక్ష్మి నరసింహా ప్రైవేటు కళాశాల విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 164 అడుగుల తాజీయ జెండాని గ్రామ వీధుల్లో ఊరేగించారు.అలాగే గాండ్లమిట్ట కూడలీలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం దిలీప్ కుమార్,ధనంజయరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- వెదురుకుప్పం: తెలుగుదేశం పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్రీరంగరాజపురం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ బెట్ రిచ్ ఇన్ఫూయర్స్ కమిటీ సభ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధన కోసం ఎందరో మహనీయులు త్యాగం ఫలితమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జి లు,బూత్ కన్వీనర్ లు,తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా జండా రెపరెపలు

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక కోర్టు నందు మంగళవారం ఉదయం సీనియర్ సివిల్ జడ్జ్ పి శ్రీనివాసులు రావు 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్నిపురస్కరించుకొని మనకు స్వాతంత్రం రావడానికి కారణమైన మహానుభావులను తలుచుకొని వారి గురించి మాట్లాడారు... స్వాతంత్ర్య దినోత్సవ కోసం పోరాడిన మహానుభావుల గురించి ఆయన కొనియాడారు. అనంతరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ న్యాయవాదు లందరూ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కావాలని జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరు పోలీస్ మైదానంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాల ఫలితమే మనకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి ,రాష్ట్ర ముఖ్యమంత్రిల పిలుపుమేరకు నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం ఆజాది అమృత్ మహోత్సవ పేరిట ఈనెల 20 తేది వరకు సమరయోధులను స్మరిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు, భావితరాలకు ఇదే స్ఫూర్తి కావాలన్నారు, ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా కులాలు, మతాలు పార్టీలు అతీతంగా ప్రజల సంక్షేమ ధ్యేయంగా అర్హులైన ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలతో పాటు మరెన్నో పథకాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల కింద చేపట్టిన ఎన్నో వినూత్న పథకాలను చిత్తూరు జిల్లాలో అందరు సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖలు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను మంత్రి వివరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలో తమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక, మత్స్యశాఖ, ఉపాధి హామీ, వికలాంగుల శాఖ, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు సి ఆర్ రాజన్ ను మంత్రి సత్కరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా శాఖల ద్వారా లబ్ధిదారులకు మెగా చెక్కులు అందజేశారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 169 అధికారులకు సిబ్బందికి పురస్కారాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్, జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమ్రావు, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జెసి శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, నగర మేయర్ ఆముద, డిఆర్ఓ రాజశేఖర్. ఇతర అధికారులు నగరవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమ ఫలాలు అందరికీ అందాలి

కార్పొరేట్లకు కొమ్ము కాసే ప్రభుత్వాలను గద్దెదింపాలి- సిపిఐ బస్ యాత్ర ను జయప్రదం చేద్దాం

భగత్ సింగ్ కాలనీ, లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జనార్ధన్

విశాలాంధ్ర - పుంగనూరు : స్వాతంత్రం సాధించి 77 సంవత్సరాలు పూర్తయినా నేటికీ దేశంలో అసమానతలు పెరిగిపోతున్నాయని కుల ,మత చాందసత్వంతో ప్రభుత్వాలు రాజ్యమేలుతూ కార్పొరేట్ లకు ఊడిగం చేస్తున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. జనార్ధన్ దుయ్యబట్టారు .స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భగత్ సింగ్ కాలనీ లో నిర్మాణంలో ఉన్న అయ్యల రాజు భవన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా 100 మందికి పైగా బిలియనీర్లు 50 శాతానికి పైగా దేశ సంపద ను పోగేసుకుని ప్రభుత్వాన్ని శాసించే స్థితికి చేరుకున్నారని పేర్కొన్నారు. దేశంలో పేదలు మరింత పేదలుగా ,రైతులు కార్మికులు దీనావస్థకు చేరుకున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగం ,అధిక ధరలు, ఆకలి చావులు , మహిళలు, దళితులపైన అత్యాచారాలు పెచ్చుమీరాయని అన్నారు. ప్రజల సమస్యలను పక్క దారి పట్టించేందుకు, ప్రజా ఉద్యమాలను నీరుగార్చేందుకు, మణిపూర్, హర్యానా, కాశ్మీర్, యూపీ, గుజరాత్ రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన మారణహోమం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం కూడా అన్ని విధాలా దివాళా దీస్తుంటే ముఖ్యమంత్రి అసలు పట్టించుకోవడంలేదని విమర్శించారు.. దేశాన్ని రక్షించండి, రాష్ట్రాన్ని కాపాడండి అనే నినాదంతో రేపటి నుండి సిపిఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.ఈ బస్సు యాత్ర పుంగనూరు పట్టణానికి సెప్టెంబర్ 7న రానున్న సందర్భంగా పెద్ద ఎత్తున స్వాగతం తెలియజేయాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, సిపిఐ నాయకులు మోహన్, కృష్ణమూర్తి శంకర్ ,కుమార్, ముని తదితరులు పాల్గొన్నారు.

ఎందరో వీరుల త్యాగ ఫలితమే స్వాతంత్రం

విశాలాంధ్ర-పాలసముద్రం : ఎందరో వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేస్తేనే నాకు స్వాతంత్రం వచ్చిందని ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు తాసిల్దార్ బాబు ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ అన్నారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా బ్రిటిష్ వారి చెరలో భారతీయులు బానిసలుగా మగ్గుతుంటే ఎందరో మహానుభావులు ప్రాణాలు తెగించి బ్రిటిష్ వారితో పోరాడి స్వాతంత్రం తెచ్చి పెట్టారని అలాంటి అలాంటి అమరవీరులను మనం ఎప్పుడు గుర్తుపెట్టుకుని వారిని స్మరించుకొని వారి అడుగుజాడల్లో మనం కూడా దేశానికి సేవ చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - సోమల : ఎస్ కే వి ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా గా నిర్వయించారు. కళాశాల ప్రిన్సిపల్ జి గంగాధర్ నాయుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ మరియు కమిటీ చైర్మన్ రవి ఆచారి కలిసి జండా ఆవిష్కరించడం జరిగింది. తదుపరి అధ్యక్షులు ప్రసంగాలలో భాగంగా స్వతంత్ర సమరయోధులు వారి జీవిత విశేషాలు మరియు స్వతంత్ర ఉద్యమ చరిత్రలో మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, తిలక్ వంటి ప్రముఖుల కృషి గురించి వివరించారు. విద్యార్థులు అధ్యక్షులు ప్రసంగాల అనంతరం విద్యార్థులకు బహుమతులు మరియు బిస్కెట్ లు అందించారు. అదేవిధంగా ఇదే కళాశాలలో 2015 - 2017 ఎం.పీ.సీ గ్రూపు చదివిన రాజీవ్ నగర్ కాలనీ చెందిన పూర్వ విద్యార్థిని పి సుమిత్ర కళాశాలకు డిజిటల్ క్లాక్ ను బహుమతి గా అందించడం జరిగింది. కళాశాలలో యాన్.యస్.యస్ పి ఓ ఐ జయరాం మరియు అధ్యక్షులు బి శివయ్య జి గౌతమ్ ఎస్ సత్యనారాయణ కే పుష్ప కుమార్ ఎస్ సుధాకర్ జి సుధా వి నాగరత్న కే గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా స్వచ్ఛత్ రూరల్ అర్బన్ డెవలప్ మెంట్ సోసైటీ, అధ్యక్షులు మావుడూరు మోహన్

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : సూళ్లూరుపేట డివిజనల్ పరిధిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు స్వచ్ఛత్ రూరల్ అర్బన్ డెవలప్ మెంట్ సోసైటీ, అధ్యక్షులు మావుడూరు మోహన్ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సూళ్లూరుపేట డివిజనల్ పరిధిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి నా యొక్క అభినందనలు కులం మతం జాతి బేధం లేకుండా, అందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరుకుంటున్నాము, ఒక ప్రాణాన్ని కాపాడడంలో మనము ఈ సమాజంలో ఒక మనిషిగా సృష్టి ధర్మంలో ఒక భాగంగా గుర్తుంచుకొని యువత ప్రజలు ముందుకొచ్చి రక్త దాతలుగా ఉండాలని కోరుకుంటున్నాము నేను పిలిసి పిలవగానే రక్తదాన శిబిరానికి చేసిన నా తమ్ముళ్లకు ప్రత్యేక వందనాలు తెలిపారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరతమాత మరియు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూజలు చేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాలను గుర్తు చేశారు. నేడు స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్న మనం స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య, ఆర్ బీసీ కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడు, గిరిబాబు,నాగరాజు, ఖా జా,అమర్నాథ్ రెడ్డి, శ్రీధర్,నాగరాజు రెడ్డి, అమర్నాథరెడ్డి,మల్లీశ్వర్ రెడ్డి, గంగవరం సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, గిరిధర్ గోపాల్, రవి, జయసింహా,లోకేష్ఆచారి,శ్రీనివాసులు, సుబ్బు, వెంకటరమణ,కిషోర్, మా భాష, నదీమ్,చిన్ని, మురళి,భాస్కర్, ముని రాజా, పాల్గొన్నారు.

వాడవాడలో రెపరెపలాడిన జాతీయ జెండా

శ్రీకాళహస్తిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి గుండెలో దేశభక్తి ఉప్పొంగింది. వాడవాడలో త్రివర్ణ పతాకం ఎగిరింది. ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి త్యాగం వృథా కాకూడదని... వారి ఆశయం నెరవేర్చాలని... దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని పలువురు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ముందుగా ఆర్డీవో కేవీఎస్ రామారావు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి జెండా వందనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసుదేవ నాయుడు, జడ్పీటీసీ వెంకటసుబ్బారెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, శ్రీవారి సురేష్, ఫజల్, బాబు, కమిషనర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ద్వారకనాథరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో కేవీ సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనరు రమేష్ బాబు జాతీయ పతాకం ఆవిష్కరించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్నలి రమేష్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి డీయస్పీ కార్యాలయంలో డీయస్పీ భీమారావు, 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ అంజూయాదవ్, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లిఖార్జున జాతీయ జెండా ఆవిష్కరించారు. గృహనిర్మాణ శాఖ, ఐసీడీఎస్, వ్యవసాయశాఖ, ఏపీసీడ్స్, వెలుగు, మండల వనరుల కేంద్రం, సబ్ జైలు, రిజిస్ట్రారు కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు, పాఠశాలల్లో ఈ వేడుకలు జరిపారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు తాము అందించిన ఉత్తమ సేవలకు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ద్వారా సేవా పురస్కారాలు అందుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎఓ గా విధులు నిర్వహిస్తున్న కె.వి. రవిచంద్ర, ఈవో (పిఆర్ అండ్ ఆర్డి) బి.శశిరేఖ, పి.ఆర్. ఏ.ఈ. కుమార్, రెవిన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసిల్దార్ మోహన్ రెడ్డి, ఆర్ఐ సులోచనమ్మ, ఏఎస్ఓ స్వర్ణలత, విఆర్వో నాగరాజ, విఆర్ఏ అనిల్, పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై వంశీధర్, ఎ ఎస్సై సుధాకర్ స్పెషల్ బ్రాంచ్ మురళి రెడ్డి లు మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి,జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ద్వారా ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్నారు. ఈ సేవా పథకాలు తమకి మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయని వారు పేర్కొన్నారు.

ప్రతిభ అవార్డు గ్రహీత అందుకున్న తహసిల్దార్ ప్రమీల

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో 77వ స్వతంత్ర దినోత్సవం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి రాష్ట్ర నాయకులు జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు వారు చేతుల మీదుగా నారాయణవనం తాసిల్దార్ ప్రమీల ఉత్తమ ప్రతిభ అవార్డు గ్రహీతగా అందుకోవడంతో నారాయణవనం మండల అధికారులు రెవిన్యూ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ డిఈఈ కి ప్రశంస పత్రం

విశాలాంధ్ర- పలమనేరు : 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలమనేరు మున్సిపల్ డీఈఈ పుష్పగిరి నాయక్కు ఉత్తమ డిప్యూటీ ఇంజనీర్ గా ప్రశంసా పత్రంను జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందు కోవడం జరిగిందన్నారు. అనంతరం డి ఈ ఈ పుష్పగిరి నాయక్ ను పలువురు ఉద్యోగస్తులు అభినందనలు తెలియజేశారు.

ఉత్తమ ఎంపీడీవో గా శ్రీదేవి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిత్తూర్ పై రెడ్ మైదానంలో మంగళవారం నాడు ఇన్చార్జ్ మంత్రి ఉషా శ్రీ చరన్ చేతుల మీదుగా గంగాధర్ నెల్లూరు ఎంపీడీవో శ్రీదేవి ఉత్తమ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఆమె అన్నారు

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శేషగిరిరావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, సింగల్ విండో కార్యాలయంలో జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి, కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ రవి ప్రకాష్ రెడ్డి, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు జెండాను ఎగరవేశారు. ప్రజలు ఆనందోత్సాహాలతో తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ దేశభక్తిని చాటుకున్నారు

ట్రాన్స్ కో లైన్ మెన్ హిమశేఖర్ కు ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు ట్రాన్స్ కో జూనియర్ లైన్ మెన్ హిమ శేఖర్ కు ఉత్తమ పురస్కారం లభించింది. తిరుపతిలో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ట్రాన్స్ కో ఎస్సీ కృష్ణారెడ్డి హిమ శేఖర్ కు ఉత్తమ ప్రశంస పత్రం పురస్కారం అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న హిమ శేఖర్ ను ఏఈ పురుషోత్తం అభినందించారు.

మద్రసానందు ఘనంగా స్వతంత్ర దినోత్సవం

విశాలాంధ్ర -సదుం : సదుం మద్రసా నందు ఘనంగా స్వతంత్రదినోత్సవం వేడుకలు ప్రభుత్వ ఖాజీ సాబ్ సైఫుల్లా హజరత్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు సదుం జడ్పీటీసీ సభ్యులు సోమశేఖర్ రెడ్డి ఎంపీపీ ఎల్లప్ప పాల్గొని జెండాకు వందనం చేసి స్వీట్లు పంచి పెట్టారు కార్యక్రమం మంత్రివర్యులు వ్యక్తిగత సహాయకులు మురళికృష్ణ రెడ్డి పుట్రాజు మాజీ సర్పంచ్ సయెద్ బాషా ఖాజాపీర్ ఖమృద్దీన్ అంజాద్ కాలేషా మునాఫ్ తదితరులు పాల్గొన్నారు

సమరయోధుడు సిఆర్ రాజన్ కు సత్కారం

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు సి ఆర్ రాజన్ ను చిత్తూరు లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా సత్కరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరు పోలీస్ మైదానం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమయోధుడు సి ఆర్ రాజన్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించి మెమంట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్, జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు ఇతర అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పలమనేరు డిఎస్పికి ప్రెసిడెంట్ మెడల్ ప్రధానం

విశాలాంధ్ర- పలమనేరు : పలమనేరు నియోజకవర్గ డివిజనల్ డిఎస్పి సుధాకర్ రెడ్డి పోలీసు శాఖలో అందిస్తున్న విశిష్ట సేవలకు గాను నేడు మంగళవారం విజయవాడ నందు జరిగినటువంటి 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా ప్రెసిడెంట్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ పోలీస్ శాఖ అధికారులు మరియు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్బి కానిస్టేబుల్ శ్రీనాథ్ కు ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కల్లూరు స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ శ్రీనాథ్ కు ఉత్తమ పురస్కారం లభించింది. చిత్తూరులో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి శ్రీనాథ్ కు ఉత్తమ ప్రశంసా పత్రం పురస్కారం అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న శ్రీనాథ్ ను కల్లూరు సీఐ శ్రీనివాసులు, ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది అభినందించారు.

రెపరెపలాడిన జాతీయ పతాకం



విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బైరెడ్డిపల్లి మండలంలో మంగళవారం జాతీయ పతాకం రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎం రెడ్డప్ప ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఆయన ఎం ఆర్ సి, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో వద్ద జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథకంలో నడవాలని, ఆ దిశగా దేశ ప్రజలు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, తాసిల్దార్ కుమారస్వామి, ఎంఈఓ సాయి లీల, ఎంఈఓ 2 బి సుబ్రహ్మణ్యం, మరియు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ విఆర్ఓ గా చెంగల్ రాయులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి అర్బన్ మండలంలో విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న చెంగల్ రాయులు తాను అందించిన ఉత్తమ సేవలకు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ద్వారా సేవా పురస్కారం అందుకున్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి,జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ద్వారా ఉత్తమ విఆర్ఓ సేవ పురస్కారం అందుకున్నారు. ఈ సేవా పథకం తనకి మరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - తిరుపతి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది తిరుమల తిరుపతి దేవస్థానం లో తమ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన క్రింది స్థాయి ఉద్యోగుల నుండి అధికారుల వరకు టీటీడీ యాజమాన్యం సేవ పథకాన్ని అందించేదుకు ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా తిరుమల టీటీడీ సహాయ కార్య నిర్వాహక అధికారి కార్యలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మణివణ్ణనన్ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రేడ్డి చేతులమీదుగా ఉత్తమ సేవ పథకాలన్ని అందుకొంట్టున్న దృశ్యం.

విశ్వం స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి వరదరజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా రాష్ట్ర ఉపాద్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన లక్షలాది మంది స్వాతంత్ర్య పోరాట వీరులు, వీరనారుల త్యాగ ఫలమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి ఉపాధ్యాయులు,విద్యార్థులు తలిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకటుకునాయి.

స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కండి

- రాధాకృష్ణ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశారి రాధాకృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్లు పరిపాలిస్తున్న రోజుల్లోనే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తున్నారని. నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవకగా పెట్టుబడి దారులకు అప్పచెప్పుతున్న నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వాళ్ళని భారతదేశం నుండి తరిమివేయడానికి భారత ప్రజానీకం అనుసరించిన స్వాతంత్ర పోరాటం స్ఫూర్తిదాయకమని అలాంటి స్ఫూర్తి దాయక పోరాటాలకు సిద్ధం కావాలని మోడీ నుండి దేశం ను జగన్ నుండి రాష్ట్రం ను కాపాడుకోవాలని సిపిఐ పార్టీ రేపటినుండి బస్సు యాత్రను కార్మిక కేంద్రమైన విశాఖపట్నం నుండి ప్రారంభించి తిరుపతిలో సెప్టెంబర్ 8వ తేదీన భారీ బహిరంగ సభ తో ముగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ బహిరంగ సభకు యావత్తు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

డాక్టర్ కాటమరాజుకు కమిషనర్, మేయర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగంలో ఉత్తమ సేవ లకు గాను స్వాతంత్ర దినోత్సవం రోజున జరిగిన వేడుకల్లో తిరుపతి నగరపాలక సంస్థ హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజుకు కమీషనర్ హరిత ఐఎఎస్, మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కాటమరాజు మాట్లాడుతూ ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందనిపై అధికారులు చెప్పిన పనులు సక్రమంగా నెరవేరుస్తూ నగర పాలక సంస్థకు మరియు హౌసింగ్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు..ఈ సందర్భంగా కాటమరాజును పలువురు అధికారులు అభినందించారు.

తిరుపతి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక తిరుపతిలోని నగరపాలక ఉన్నత పాఠశాల ఆర్ఎస్ మాడా వీధి నందు తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. మునికృష్ణ నాయుడు తమ క్లబ్బు సభ్యులతో కలిసి పాఠశాలలో జాతీయ జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లబ్బు ట్రెజరర్ వినోద్ వెంకటాచలం విద్యార్థులకు బహుమతులు ఉచితంగా వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్బు సెక్రటరీ ముబారక్ భాషా ,ట్రెజరర్ వినోద్ వెంకటాచలం. సభ్యులు: రాజేంద్రప్రసాద్ ,ఎంఆర్ చంద్ర ,ప్రదీప్ కుమార్ ,పద్మనాభన్, ఎమ్మార్ రాజా, గోకుల్ కృష్ణ ,మేరీ, ప్రసాద్,లోకేష్‌బాబు ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - రేణిగుంట: మండలంలో తారకరామ కాలనీ..పద్మా నగర్ మరియు ఇతర ప్రాంతాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులు ప్రజలను సమీకరించి జాతీయ పతాకాలు ఎగరవేయడం జరిగింది పద్మా నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి తారకరామ నగర్ లో ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణి లు జండాలు ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళని భారత దేశం నుండి తరిమివేయడానికి స్వాతంత్ర పోరాటం స్ఫూర్తిదాయకమని అలాంటి స్ఫూర్తిదాయక పోరాటాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై యావత్తు కార్మిక వర్గం ప్రజలు సిద్ధపడాలి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి మండల అధ్యక్ష కార్యదర్శులు రజాక్ ప్రజా కార్తీక్ సహాయ కార్యద ర్శులు సెలవం గోవిందు రసూల్ అమ్ములు ఉమా శివగామి ఏఐవై ఎఫ్ నాయకులు భాను తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ,ఈఓపి ఆర్డిలకు ఉత్తమ అవార్డులు

విశాలాంధ్ర - పాకాల : పాకాల ఎంపీడీవో ప్రభాకర్ , ఈ ఓ పిఆర్డి మాలతీలు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకుగాను వారికి అవార్డులు దక్కాయి. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా మంగళవారం అవార్డులను అందుకున్నారు . ఉత్తమ అవార్డులు అందు కున్న వారిరువురికి మండల ప్రజా ప్రతినిధులు, కార్యా లయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

అంబటితో నేదురుమల్లి భేటీ

విశాలాంధ్ర - తిరుపతి : నెల్లూరులో జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనటానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ జన వనరుల శాఖ మంత్రివర్యులు మరియు నెల్లూరు ఇన్చార్జ్ మినిస్టర్ అంబటి రాంబాబు ఆర్ అండ్ బి అతిథి గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి.

రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం

---- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు ----

విశాలాంధ్ర - తిరుపతి : భారత రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో మతసామరస్యాన్ని కాపాడుకున్నప్పుడే దేశానికి నిజమైన స్వతంత్రం వచ్చినట్టని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు స్పష్టం చేశారు మంగళవారం బైరాగి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి దేశ నాయకులకు ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని మతసామరస్యంతో కూడుకున్న అత్యంత ప్రజాస్వామ్య పాలన కలిగిన వ్యవస్థని అలాంటి దేశంలో మతకల్లోలతో దేశం అల్లాడుతున్నదని మతసామరస్యాన్ని కాపాడుకున్నప్పుడే దేశానికి నిజమైన స్వతంత్రం అని ఆయన అన్నారు . 77 సంవత్సరాల భారత దేశంలో నేటికీ పేదరికం నిరుద్యోగం నిరీక్షణ అస్పృశ్యత కొనసాగుతున్నదని ఆయన ఆవేదన చెందారు నేడు పరిపాలన చేస్తున్న ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘం బిజెపి ప్రభుత్వానికి చెందిన ఆర్ఎస్ఎస్ నాయకులు గాడ్సే గోల్వాల్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి సాగిలపడే తమ తప్పును మన్నించి క్షమాభిక్షపెట్టి మమ్ములను విడిచిపెట్టండి వేడుకొన్న దౌర్భాగ్యులు నేడు దేశాన్ని పరిపాలన చేయడం అత్యంత బాధాకరం అన్నారు నాడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీస్తామంటే నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడిన వీరులను దేశద్రోహులంటూ చెప్పడం దారుణం అన్నారు. అల్లూరి సీతారామరాజు తో పాటు ఎందరో కమ్యూనిస్టు వీరులు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించినరని వారందరి స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని దించడానికి మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధంగా కావాలని ఆయన సూచించారు మణిపూర్ లో జరుగుతున్న మతమారన హోమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షాలే బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ,నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ,కే రాధా కృష్ణ ,ఉదయ్ కుమార్ ,బండి చలపతి ,బి నదియా ,ఏ ఐ టి యు సి నగర కార్యదర్శి ఎన్ డి రవి, నాగరాజు ,రామక్రిష్ణ, మంజుల,పద్మనాభరెడ్డి, గోవిందు స్వామి,రామచంద్ర,నవీన్, వినయ్, పూర్ణ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

తొట్టంబేడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం తొట్టంబేడు మండలంలో వాడవాడలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి వందనంచేశారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు. పెద్దలు సంపాదించి పెట్టిన స్వాతంత్ర్యాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్క రించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఉన్నం నిర్మల జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవ నాయు డు, జడ్పీటీసీ అర్చనాదేవి, వైస్ ఎంపీపీ మల్లిక తదితరులు పాల్గొన్నారు. మండల వనరుల కేంద్రం వద్ద వద్ద ఎంఈవో భాస్కర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇక వ్యవసాయ, అటవీశాఖ, గృహ నిర్మాణశాఖ, ఐసీడీఎస్, వెలుగు, ఉపాధిహామీ, విద్యుత్, పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఇక తొట్టంబేడు మండలంలోని ప్రతి గ్రామ సచివాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. తొట్టంబేడు వెనుకబడిన తరగతులు బాలికల వసతి గృహంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు దేశభక్తిని తెలియచేసే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో



విశాలాంధ్ర- తిరుపతి: ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జాతీ య పతా కాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఆకాశ వాణి ఆకులమల్లేశ్వర రావు, తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుమోహనకుమార్‌రాజు,కార్యదర్శివాసుదేవన్, కోశాధికారి శేగు అయ్యప్ప పాల్గొన్నారు.

మైమ్ ప్రదర్శనకు మొదటి బహుమతి

విశాలాంధ్ర- తిరుపతి : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తిరుపతి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల తితిదె విద్యార్థులచే మహిళా సాధికారత "మైమ్" ప్రదర్శనకు మొదటి బహుమతి రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డిఓ కే.ఎస్ రామారావు గారి చేతులమీదుగా బహుమతి అందుకోవడం జరిగింది.

పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధంకండి

విశాలాంధ్ర - రేణిగుంట : స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపుని చ్చారు ఏఐటియుసి నాయకులు. రేణిగుంట మండలంలో తారకరామ నగర్, పద్మా నగర్ మరియు ఇతర ప్రాంతాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజ కవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణి, సీపీఐ మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు రజాక్, కార్తీక్,సహాయకార్యదర్శులుసెల్వం, గోవిందు, రసూల్, అమ్ములు, ఉమా,శివగామి,ఏఐవైఎఫ్‌నాయకులుభాను పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి అర్బన్, రూరల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు తాము అందించిన ఉత్తమ సేవలకు ఉప ముఖ్యమంత్రి నారా యణ స్వామి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ద్వారా మంగళ వారం ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. తిరుపతి అర్బన్ మండలంలో విఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న ఎం. భూపతి, తిరుపతి రూరల్ మండలంలో పంచాయితీ కార్య దర్శిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ నారాయణ,మాస్ స్వచ్ఛంద సంస్థ అధి,నేత జ్ఞానశేఖర్ రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారాలు మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకుని ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి,జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ద్వారా ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్నారు.ఈ సేవా పథకాలు తమకిమరింత బాధ్యతను గుర్తు చేస్తున్నాయని వారు పేర్కొన్నారు.

టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ సూచనల మేరకు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్ని జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావుమరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు

కన్నతల్లి, జన్మభూమి దైవంతో సమానం

- మంచు మోహన్ బాబు

విశాలాంధ్ర - చంద్రగిరి: కన్నతల్లి జన్మభూమి దైవంతో సమానమని జన్మనిచ్చిన తల్లిదండ్రులను పుట్టి పెరిగిన జన్మభూమి మరువ రాదని ఎంబి విశ్వవిద్యాలయ కులపతి మంచు మోహన్ బాబు పేర్కొన్నారు. చంద్రగిరి మండలంలో విద్యాసంస్థలు నెలకొన్నప్పటికీ జన్మభూమిని మరువని చాన్సలర్ 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తన జన్మ భూమి ప్రజలను తమ విశ్వవిద్యాలయానికి ఆహ్వానించారు. విలక్షణ నటుడు విద్యాదాత మోహన్ బాబు తల్లిదండ్రులను ఏ విధంగా ఆరాధించేవారో విద్యాసంస్థల వార్షికోత్సవం ఇతర కార్యక్రమాలలో పాల్గొన్న ప్రముఖులు గుర్తించటం విశేషం. జన్మభూమి పై మమకారంతో తమ విశ్వవిద్యాలయ వాహనాలలో మోదుగుల పాల్యం ప్రజలను ఆహ్వానించి ప్రత్యేకంగా గౌరవించారు. మొదటగా విశ్వవిద్యాలయ ఆవరణలో ఎంబియు ప్రో చాన్సలర్ మంచు విష్ణు విద్యార్థులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. నేటి సమాజంలో విద్యార్థులు మాతృ దేశంపై మమకారాన్ని పెంచుకోవాలని మంచు విష్ణు పిలుపునిచ్చారు. మోదుగుల పాలెం నుండి స్వర్ణముఖి ఇసుక రైతులు తమ పొలాలలోని పిడికెడు మట్టిని తీసుకొచ్చిన స్థానికులతో కలిసి పచ్చదనం పరిమళించే విధంగా చెట్లు నాటి ఆహ్లాద పరిచారు. జాతీయ జెండాకు ఒక రోజు వందనం చేస్తున్నారే కానీ మరుసటి రోజు నుంచే యేదాదంతా బద్ధ శత్రువుల లాగా ఆరోప ప్రత్యారోపణలు చిత్రహింసలు ఇతరత్రా సంఘటనలుతో దేశం అట్టుడికి పోతుండటం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంస్కృతిని పారద్రోలడానికి యువత నడుం బిగించాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉందన్నారు. గ్రామస్తులతో కలిసి సహబంతి భోజనం చేశారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

: జడ్పిటిసి ప్రతిమ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- పల్లె ప్రగతికి మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో ఆగస్టు 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించుటకు ప్రభుత్వం ప్రణాళికలు ముందస్తుగా సిద్ధం చేసిందని జడ్పిటిసి ఆరణి ప్రతిమ పేర్కొన్నారు. మండలంలోని బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం నా భూమి - నా దేశం ఆజాదీ కా అమృత మహోత్స వం కార్యక్రమంలో భాగంగా నా భూమి-నా దేశం నేల తల్లికి నమస్కారం. వీరులకు వందనము కార్యక్రమం జడ్పి టిసి ఆరణి ప్రతిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, సర్పంచ్ బూదురు వెంకటమ్మ, ఉప సర్పంచ్ కె ఎం రాజా, ఎంపీడీవో డి. నరసింహారావు, ప్రధానోపాధ్యా యుడు కే రమణయ్య, ఆంగ్ల ఉపాధ్యాయుడు పి ధనంజయ, క్షేత్ర సహాయకుడు విజయ్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం కూలీలు, సచివాలయం సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర - తిరుపతి : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక రెడ్డి రెడ్డి కాలనీలో ఉన్న శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఉత్తమ సేవా పురస్కారం అవార్డును రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల ముందుగా మంగళవారం. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందించినందుకు గుర్తింపుగా ఉత్తమ సేవా పురస్కార పత్రాన్ని శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, డాక్టర్ బద్దెల సుకుమార్ వారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తింపుగా తమ ఆసుపత్రికి పురస్కారం అందించడం తమకెంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ ఉత్తమ సేవా పురస్కారం తమకు మరింత బాధ్యతను పెంచిందని ఈ స్ఫూర్తితో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని తెలియజేశారు.

శ్రీసిటీలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం శ్రీసిటీలో ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ జగదీష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా జగదీష్ నాయక్ మాట్లాడుతూ, అత్యంత ముఖ్యమైన ఈ రోజున స్వాతంత్ర్య సమరయోధులు పడ్డ బాధలు, త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిద్దాం అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని, ప్రభుత్వ చర్యలను బలోపేతం చేస్తూ ప్రతిఒక్కరు ఆ మార్గంలో ముందుకు సాగాలని కోరారు. శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధిని ప్రశంసిస్తూ, వెనుకబడిన ప్రాంతంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలను అందించడానికి శ్రీసిటీ యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. శ్రీసిటీలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయడానికి ఈ ప్రాంతవాసులందరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబానికి 77వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశాన్ని అత్యుత్తమ దేశంగా మార్చడానికి మరియు స్వేచ్ఛ, శాంతి, ఐక్యతతో సంతోషంగా జీవించేందుకు అనువైన మంచి ప్రదేశంగా మార్చడానికి మనమంతా కంకణబద్ధులు కావాలని కోరారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మప్రచారం

- త్వరలో ఉద్యోగులకు ఇళ్లస్థలాలు - ఆకట్టుకున్న అశ్వ విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

- స్వాతంత్ర్య దినోత్సవ సభలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : సనాతన హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు కృషి చేస్తామని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలియజేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తిరు పతిలోని టీటీడీ పరిపాలన భవనంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. భద్రతా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనమంతా బానిస సంకెళ్ల తెంచుకుని స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం.- ఆ మహా నుభా వుల బలిదానాలను నిత్యం మననం చేసుకుంటూ దేశంలో శాంతి, సౌభ్రాతృత్వాలు నెలకొల్ప దానికి ప్రతి ఒక్కరు అకుంఠిత దీక్షతో పని చేయాలి.- ఇదే స్ఫూర్తితో టీటీడీలోని అధికా రులు, ఉద్యో గులందరూ భక్తుల సేవలో తరించాలని కోరుతున్నాను. హైందవ సనాతన ధర్మవ్యాప్తికి ఆళ్వారుల కాలం నుంచి ఇప్పటివరకు టీటీడీ ఎన్నో సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దర్శనంతో సంబంధం లేకుండా కొండ మీదకు వచ్చిన ప్రతి భక్తుడు రెండు పూటల కడుపు నిండా భోజనం చేసే అవకాశం టీటీడీ కల్పించిం దన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖ రరెడ్డి సంపూర్ణ సహకారంతో వేద పరిరక్షణకు టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఏర్పాటుచేశాం.అప్పటి ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిఆశీస్సులతో అర్హులైన ఉద్యోగు లందరికీ ఇంటి స్థలాలు ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో అర్హులైన ఉద్యోగులందరికీ త్వరలో ఇంటి స్థలాలు ఇస్తామన్నారు. ఇందుకోసం 430 ఎకరాల స్థల సేకరణ పూర్తయింది. ఈకార్యక్రమం ముగిసిన వెంటనే నేను, ఈవోతో కలిసి వడమాల పేట వద్ద ఉద్యో గులకు కేటాయించిన భూమి పరిశీలనకువెళుతున్నాను.వీలైనంతత్వరగా ముఖ్యమంత్రి చేతులమీదుగా ఇంటిస్థలాలు అందిస్తా మన్నారు.

తొమ్మిదవ బెటాలియన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - తిరుపతి : తొమ్మిదవ బెటాలియన్లు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా (అజాది క అమ్రిత్ మహోత్సవ్) వేడుకలకు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు ఉదయం 7 గంటల నుండి ప్రారంభం అయినాయి. ఈ వేడుకల లో భాగంగా 1994 లో ఊరుకొండ బాంబ్ బ్లాస్ట్ లో 9వ బెటాలియన్ సిబ్బంది 8 మంది ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబ సభ్యులతో బెటాలియన్ కమాండెంట్ ప్రకాష్ , అడిషనల్ కమాండెంట్ శ్రీ అరుణ్ బోస్ , వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ గోవిందరరాజు , మినిస్టీరీల్ స్టాఫ్, మెడికల్ స్టాఫ్, బెటాలియన్ స్కూల్ టీచర్స్ స్కూల్ పిల్లలు మరియు ఇతర ఆఫీసర్స్ సిబ్బంది అందరూ కలిసి ప్రాణ త్యాగం చేసిన వారి స్మారక స్తూపం వద్ద వారిని స్మరిం చుకుంటు మౌనం పాటించారు. అనంతరం ప్రాణత్యాగం చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కమాండెంట్ ప్రారంభించారు. అనంతరం త్రివర్ణ జెండ వందనం కార్యక్రమం జరిగినది. తరవాత స్వతంత్ర దినోత్సవం గురించి పలువురు మాట్లాడారు. అనంతరం కొంత మంది 9వ బెటాలియన్ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సేవ ఉత్తమ సేవ పథకాలను బహూక రించారు. తరవాత కార్యక్రమనికి వచ్చిన అందరికి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం పాత్రికేయులు టీచర్స్ అందరికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారందరువచ్చిన్యూస్‌కవర్ చేసిన విలేకరులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ముగించారు.

మున్సిపాలిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : మాతృభూమి కోసం తన ధన మాన ప్రాణాలు త్యాగం చేసిన భారత మాత ముద్దుబిడ్డల కు వందనం అభివందనం 77వ భారతీయ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన వెంకటగిరి ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వరరావుస్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నేడు వెంకటగిరి పురపాలక సంఘ కార్యాలయం మరియు పాతకోట సచివాలయం, కాలేజ్ మెట్ట సచివాలయం మరియు అమ్మవారి పేట సచివాలయం నందు జెండా వందన ఆవిష్కరణ చేసిన వెంకటగిరి ప్రథమ పౌరురాలు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ అనంతరం, స్వాతంత్రం కొరకు ప్రాణాలు సైతం అర్పించిన వెంకటగిరి వాసులు చీళ్ళా గురునాథం మరియు చీళ్ళా బాలా గురునాథం స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులకు నేడు వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం నందు వెంకటగిరి మున్సి పల్ చైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావ చేతులమీదుగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య , వైస్ చైర్మన్ ఉమా మహేశ్వరి వైస్ చైర్మన్ బాలయ్య మరియు కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు కార్యాలయంలో స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీఐ శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారబోతోందని అన్నారు. ఉద్యోగులు బాధ్యతతో కర్తవ్యాన్ని నిర్వర్తించి దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. దీనికి ముందు ఆర్ఎస్ఐ లింగాధర్ నాయకత్వంలో హానర్ ఆఫ్ గార్డ్ జరిగింది. ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి స్వాగతోపన్యాసం చేయగా, ఎఫ్ఆర్ఓ మురళి వందన సమర్పణ చేశారు. ఎఫ్ఆర్ఓ ప్రేమ, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో ఉత్తమ సేవకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగిన 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో రేణిగుంట మండలం గురవ రాజు పల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న టి భాస్కర్ కు ఉత్తమ సేవ పురస్కారాన్ని అందించారు. విద్యుత్ సాంకేతిక పర్యవేక్షణ అధికారి కృష్ణారెడ్డి చేతుల మీదుగా టీ భాస్కర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

భార్యను హత్యచేసిన భర్త

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం బ్రాహ్మణ తాంగేల్ ల్ పంచాయితీ వడ్డీలకు చెందిన వెంకటేష్ అలియాస్ పందు అనే వ్యక్తి అతని రెండవ భార్య గాయత్రి 32 ను బండరాయితో మోదీ ఇంట్లోనే చంపేశాడు .హత్యకు గురైన గాయత్రీ కి ఇద్దరు పిల్లలు హత్య చేసిన తర్వాత నిందితుడు పరార్లో లో ఉన్నాడని పుత్తూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ. క్లూజ్ టీం కోసం పోలీసులు ఎదురుచూ పులు తిరుపతి నుంచి క్లూస్ టీం అన్ని విధాలుగా పరిశీ లించి పోస్టుమార్టంకు పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు పోస్టుమార్టం చేసే వారు బంధువులకు అప్పగి స్తారని పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ తెలిపారు

బహిరంగ ప్రకటన

తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్, లీలా మహల్ రోడ్, అక్కారం పల్లి తిరుపతికి చెందిన K.రెడ్డి కుమార్ (47) ఆగస్ట్ 1వ తేదీన తిరుమలకు బయలు దేరడానికి తిరుపతి అలిపిరి బాలాజీ బస్టాండ్ వద్ద వేచి ఉండగా బ్యాగు తప్పిపోయింది. అందులో రెడ్డి కుమారుకు సంబంధించిన విలువైన ఇంటి ఒరిజినల్ పత్రాలు 769/1991 (Title Deed) పోగొట్టుకున్నారు. సదరు విషయమై తిరుపతి అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సదరు పత్రము ఎవరికైనా లభించినచో క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించి సదరు పత్రమును మాకు అందజేయవలసినదిగా కోరడమైనది. ఒరిజినల్ మూలాధార రిజిస్ట్రేషన్ విక్రయ పత్రం నంబర్: 769/1991 ఎస్ ఆర్ ఓ. తిరుపతి నందు రిజిస్టర్ కాబడి ఉంది.

M.SURESH, LLM

Advacate, 19-42-SB-620

Raja Reddy colony, TVS Show room

Back side, DR Mahal Road,

STV Nagar, Tirupati

Cell no: 9030442579,

9246997297, 984904111